



# పేదల ముఖాల్లో ఆనందం చూడాలనేదే నా తపన



## -సీఎం కేసీఆర్ లక్ష్యమే మా అందరి లక్ష్యం
## -అర్హత కల్గిన ప్రతిఒక్కరికి పట్టాలిస్తాం
## -స్పష్టం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
## -ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లో పేదల ఇంటికి పట్టాలు పంపిణి చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

మిగతా 2లో..



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
పేద ప్రజల కండ్లలో ఆనందం చూడటమే నా తపన అని, సీఎం కేసీఆర్ లక్ష్యం కూడా అదేనని, ఆయన లక్ష్య సాధన కోసం మేమంతా పనిచేస్తామని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పేద ప్రజల కోసం సీఎం కేసీఆర్ రూపాయి ఖర్చు లేకుండా సకల సౌకర్యాలతో డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ఖమ్మం నగరం 8వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ కాలనీ నందు గల 234 మంది డబుల్ బెడ్ రూం ఇళ్ళ లబ్దిదారులకు పట్టాలు, రఘునాథపాలెం మండలం జింకలతండా బాధితులకు ఇళ్ళ పట్టాలను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే పేద ప్రజల కోసం ఖమ్మం నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ఆదర్శవంతమైన కాలనీగా వైఎస్ఆర్ నగర్‌ను తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఖమ్మం నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన వారందరికి ఇళ్లు వస్తాయని అన్నారు. పేదల ఆత్మగౌరవం పెంచేలా టేకులపల్లిలో 1250 ఇల్లు ఒకే దగ్గర ఇల్లు నిర్మించి పేదలకు మేలు కలిగే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. పేదవాడు తలెత్తుకుని సగర్వంగా చెప్పుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఅర్, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ సహకారంతో ఇంత పెద్ద ఎత్తున ఇల్లు నిర్మించి ఇవ్వగలుగుతున్నామని పేర్కొన్నారు

# గ్రీవెన్స్ డే లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించండి

## కలెక్టర్ వీపీ గౌతమ్
## సమస్యలతో భారీగా తరలివచ్చిన జనం

ఖమ్మం, డిసెంబర్ 12(విజయంన్యూస్):
ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులకు ప్రాముఖ్యత నిచ్చి, పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే"లో అర్జీదారులను నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా, ఏన్కూరు మండలం రంగాపురంకు చెందిన మాడు కృష్ణ పోడు భూమి సర్వే కొరకు దరఖాస్తు చేయగా, జిల్లా అటవీ అధికారిని పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు.

మిగతా 2లో..



# రైతులకు న్యాయం చేయండి

## -ఖమ్మంలో గ్రీన్ ఫీల్డ్ రైతుల ఆందోళన
## - రైతులు జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట వద్ద ఉద్రిక్తత
## - పోలీసులకు రైతులకు మధ్య తోపులాట
## - గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అలైన్మెంట్ మార్చాల్సిందే
## - అఖిలపక్ష పార్టీ నాయకులు,రైతు సంఘాలు డిమాండ్.

మిగతా 2లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)
నాగపూర్ టు అమరావతి గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ భూ నిర్వాసితు జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ను రైతులు ముట్టడించారు. ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ ఎదుట ఉధృత పరిస్థితి ఏర్పడింది. సమావేశం మందిరంలోకి చొచ్చుకెళ్లేందుకు రైతులు, అఖిలపక్ష పార్టీ నాయకులు యత్నించారు. పోలీసులకు రైతులకు మధ్య తోపులాట జరిగింది.



# పేదల ముఖాల్లో ఆనందం చూడాలనేదే నా తపన

(మొదటిపేజీ తరువాయి)

.ఇలాంటి ఇళ్ళ ఇక చరిత్రలో ఎవ్వరూ ఇవ్వలేరని స్పష్టం చేశారు. మీ పేరు మీదనే శాశ్వతంగా ఉండేలా పట్టా ఇస్తున్నామని, దీనితో పాటు ఇంటి నెంబర్, ఇంటి పన్నుతో ఇవ్వడం జరిగింది అన్నారు. హైదరాబాద్ తరువాత ఒక్క ఖమ్మం టౌన్ లోనే పెద్ద ఎత్తున మొత్తం 2వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. ఆ నాడు పేదలకు ఇళ్ళ పట్టాలు ఇచ్చే అదృష్టం పువ్వాడ నాగేశ్వరరావుకి దక్కింది, నేడు ముఖ్యమంత్రి కేసీఅర్ సహకారంతో నేడు నాకు ఆ అవకాశం దక్కడం గర్వంగా ఉందన్నారు. ఖమ్మం నగరంలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా అందిస్తున్నామని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా పేదలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ఖమ్మం నగరంలోనే మొత్తం 30వేల మందికి వివిధ రకాల పెన్షన్ లు ఇస్తున్నామని అన్నారు.

## ౼ రూ.1.35 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ.

ఖమ్మం నగరంలో పలు డివిజన్ లలో రూ.1.35 కోట్లతో నిర్మించనున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. 25వ డివిజన్ అజరయ్య నగర్ లో గల మున్సిపల్ కమ్యూనిటీ భవనం పై రూ. 45 లక్షలతో రెండవ అంతస్తు నిర్మాణం మరియు మొదటి అంతస్తు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. 27వ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో రూ.45 లక్షలు, 52వ బర్హాన్ పురం రూ.45 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.1.35 కోట్లతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక కార్పరేటర్ లకావత్ సైదులు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, సురభి, కార్పొరేటర్లు గోళ్ళ చంద్రకళ, బుర్రి వెంకటేశ్వర రావు, కర్నాటి కృష్ణ, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ డీఈ లు, ఏఈ లు సిబ్బంది, డివిజన్ నాయకులు ఉన్నారు.

# రైతులకు న్యాయం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు,సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ ఎమ్ ఎల్ ప్రజా ఫందా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఖమ్మం నగర అభివృద్ధి ఆటంకమైన అలైన్మెంట్ తయారు చేసి రైతులను ఇళ్ల స్థలాల యజమానులు నష్టం చేకూరుస్తుందన్నారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ కు వెలుపల నుండి నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం నగర అభివృద్ధికి ఆటంకం అని కోదాడ కొరివి రోడ్డును అమరావతి హైదరాబాద్ జాతీయ రహదారికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ పర్యావరణ అభిప్రాయ సేకరణ సమావేశాల్లో రైతులు ప్రజలు రాజకీయ పార్టీలు పాల్గొని నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంపై అభ్యంతరాలు వ్యక్తం చేయగా ప్రజాభిప్రాయం పర్యావరణం పై వ్యక్తం కాలేదని అధికారులు కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం సరైన కాదన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు దీనిపై స్పందించాలని అలైన్మెంట్ మార్పు కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు సంఘీభావం తెలియజేశారు. సీఐ సర్వయ్య రామకృష్ణ సంఘీభావం తెలిపిన వారిలో పోటు ప్రసాద్, మాదినేని రమేష్, కొండపర్తి గోవిందరావు, ఆవుల వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు ఆవుల అశోక్, దొండపాటి రమేష్,యర్రా శ్రీనివాస్,సలాం,మిరాసాహెబ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్ భూ నిర్వాసిత రైతు జేఏసీ నాయకులు తక్కెళ్ళపాటి భద్రయ్య, వేములపల్లి సుధీర్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, మందనపు రవీంద్ర, నాగండ్ల శ్రీధర్, వేముల సతీష్, వజ్జా రాధ కృష్ణ మరియు తీర్దాల, మంగళ గూడెం, కామంచికల్, రేగులచెలుక, రఘునాథపాలెం, బల్లేపల్లి, వి వెంకటాయపాలెం, వందనం, కోడుమూరు, మీనవోలు, రేమిడిచర్ల, మల్లెమడుగు,తూటికుంట్ల, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ డే లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

సిరిపురం గ్రామం మధిర మండలం నుండి గంగవరపు రత్నమ్మ, తనకు ఆసరా పెన్షన్ మంజూరు కు కోరగా, డిఆర్డీఓ కు తగు చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. తనికెళ్ల గ్రామం, కొనిజర్ల మండలం నుండి పగిడిగొమ్ముల సరస్వతి, తమకు చెందిన భూమి సర్వే నెంబర్లు 360, 354, 372, 538, 362 (3), 333 లలో వున్నట్లు, అట్టి సర్వే నెంబర్లు బ్లాక్ చేశారని చర్యలకై దరఖాస్తు చేయగా, తహసీల్దార్ కు పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, లచ్చగూడెం గ్రామం నుండి ఎన్. నాగమణి, తన తల్లి లక్ష్మీ నర్సమ్మ కు వస్తున్న స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ పెన్షన్, తనకు ఇప్పించగలందులకు కోరగా, అదనపు కలెక్టర్ ను పరిశీలించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. తమకు చెందిన సర్వే నెం. 72/అ2 లో 2.10 ఎకరాల భూమి ఎన్ఎస్పి కాల్వ క్రింద సేకరించారని, నష్ట పరిహారం ఇప్పించగలందులకు కోరగా, ఇర్రిగేషన్ ఇఇ ని పరిశీలనకై కలెక్టర్ గారు ఆదేశించారు. తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్టు సిబ్బంది, వర్కర్స్ యూనియన్ వారు తమకు పెండింగ్ వేతనాలు, బోనస్ కొరకు కోరగా, మిషన్ భగీరథ ఇఇ కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఇందిరానగర్ నుండి నారాయనం భవాని తాము పేదవారమని, ఇల్లు లేదని, తనకు ఇల్లు ఇప్పించమని దరఖాస్తు చేయగా, పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. జహీర్ పుర ఖమ్మం నుండి డోన్ వాన్ టికం తాను వికలాంగుడినని, తనకు జీవనం కొరకు సహాయం చేయమని దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారిని తగుచర్యలకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ నుండి ఎస్. నాగమణి, తాము అంగన్వాడీ సహాయకులమని, గ్యాస్ తెచ్చే బాధ్యత టీచర్లకు పరిమితం చేయాలని, మాపై గ్యాస్ తెచ్చే భారం వేయొద్దని దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారిని పరిశీలించి, తగుచర్యలకై కలెక్టర్ ఆదేశించారు. రఘునాథపాలెం మండలం బద్య తాండ నుండి వార్డు సభ్యులు, గ్రామ యువత దరఖాస్తు ద్వారా, గ్రామంలో సర్వే నెం. 591, 592 లలో 7 ఎకరాల వ్యవసాయ భూమిని వెంచర్ చేశారని, 10 శాతం గ్రీన్ బెల్ట్ భూమి ఇవ్వలేదని ఫిర్యాదు చేయగా, జిల్లా పంచాయితీ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం రైల్వే కాలనీ నాగులవంచ నుండి గంధం జగజీవన్ రావు, ప్రభుత్వ ఖాళీ స్థలంలో రెండు సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇంటిని గ్రామ పంచాయతీ రికార్డుల్లో నమోదుకు కోరగా, జిల్లా పంచాయతీ అధికారి విచారణ చేసి, తగుచర్యలకై కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం అధికారులతో పెండింగ్ గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వెంట వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కళ్యాణలక్ష్మి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులపై చర్యలు చేపట్టాలని, వారంలోగా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని అన్నారు. బిసి, ఎస్సి, మైనారిటీ తదితర సంక్షేమ శాఖల అధికారులు దరఖాస్తుల పరిష్కారం పై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇట్టి "గ్రీవెన్స్ డే"లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జెడ్పిసిఇఓ వివి. అప్పారావు, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ ఉద్యోగం కోసం పరుగుల పందెం

**నాల్గొవ రోజు హాజరైన 939 మంది మహిళ అభ్యర్థులు...**
**తుది పరిక్షలకు అర్హత సాధించిన 540 మంది అభ్యర్థులు..**











(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్స్, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా సోమవారం జరిగిన దేహదారుధ్య పరీక్షలకు 939 మంది మహిళ అభ్యర్థులు...హజరైయ్యారని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఇందులో 540 మంది మహిళ అభ్యర్థులు తుది పరిక్షలకు అర్హత సాధించారని తెలిపారు. మొత్తం 1144 మంది అభ్యర్థులు ఈరోజు హజరు కావాల్సివుండగా 939 మంది హజరై ఈవెంట్లలో పాల్గొన్నారని తెలిపారు. పోలీస్ నియామక ఉద్యోగాలకు సంబంధించి కొనసాగుతున్న దేహదారుధ్య పరీక్షలను సీసీ కెమెరాలలో రికార్డు అవుతున్న తీరు పరిశీలించారు. అభ్యర్థులకు అపోహలకు తావులేకుండా.. ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరేడ్ గ్రౌండ్స్ లో అన్ని ఏర్పాట్లు చేశారు.

# బంధాలను కొనసాగించలేని వారే అనాధలు

**సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**
**సమాజమే ఆత్మీయులుగా భావించాలి.**
**స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం... తస్లీమా**

**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 (విజయం న్యూస్ ) :-** సమాజంలో ఎవరు లేనివారు అనాధలు కాదని, అందరు ఉండి బంధాలను కొనసాగించలేని వారే అనాధలని ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు,సోమవారం లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ( వర్డ్ సంస్థ ) ఉమెన్ ఓరియంటల్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు బియ్యం, నిత్యావసర సరుకులు,బట్టలు,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తస్లీమా వృద్ధులకు అందించారు, అనంతరం తస్లీమా మాట్లాడుతూ సృష్టిలో మానవ జీవితం గొప్పదని,బంధాలు బంధుత్వాలు దొరకడం మన అదృష్టమని అలాంటి బంధాలను దూరం చేసి అనాధలుగా మార్చోద్దని తస్లీమా అన్నారు,ఎవరు లేకున్నా అనాధలుగా భావించవద్దని సమాజమే మనకు ఆత్మీయులుగా భావిస్తూ జీవించాలని తస్లీమా తెలిపారు.సమాజ శ్రేయస్సు కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సంస్థ వారిని తస్లీమా




అభినందించారు,ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సిస్టర్ మేరీ జార్జి, సుపీరియర్ రీజి చాకో, ప్రిన్సిపాల్ జ్యోతి,సోలి, మాధవి, జూలీ, శైనీ వృద్ధులు,తదితరులు ఉన్నారు.

# అటవి హక్కు పత్రాలు అందరికి ఇవ్వాలి.

## ఏఎన్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోలే బోయిన భార్గవ్

పోడు భూముల హక్కు పత్రాలకై దరఖాస్తులు చేసుకున్న ఆదివాసులందరికీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని ఏఎన్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోలే బోయిన భార్గవ్ డిమాండ్ చేశారు.ఆదివాసి నవ నిర్మాణ సేన తలపెట్టిన చైతన్య యాత్రలో భాగంగా భార్గవ్ మాట్లాడారు. మండల వ్యాప్తంగా 1700 దరఖాస్తులకు గాను కేవలం 72 మందికి హక్కు పత్రాలు వస్తాయని ప్రకటనలు చేయడం బాధాకరం అన్నారు. చొక్కాల, రాచపల్లి, మల్లాపురం గ్రామాలలో సోమవారం యాత్ర కొనసాగింది. ఈ దరఖాస్తుల పరిశీలన సరైన రీతిలో కొనసాగ లేదన్నారు. అధికారులే వారికి అనుకూలంగా ఆధారాలు సృష్టించి ఆదివాసీల అటవీ హక్కులను కాలరాయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సాధారణ గ్రామసభ వద్దన్నారు. పీసా గ్రామసభ ప్రధానం అన్నారు. పోడు భూములను లాక్కోవాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్ట విరుద్ధంగా వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వలస కబ్జా కోరుల నుండి భూములను లాక్కోవాలని డిమాండ్ చేశారు. వలస గిరిజ నేతరుల పైన తల్లి ప్రేమ చూపిస్తూ ,ఆదివాసీల పైన మూర?ంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఆదివాసీల



హక్కులను కాలరాస్తూన్న ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్తారన్నారు. సబక రాజేందర్,వినీత్,పలు గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల...

**మణుగూరు డిసెంబర్ 12( విజయం న్యూస్)**

సింగరేణి వ్యాప్తంగా వివిధ ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న ఈపి ఆపరేటర్ల పదోన్నతులకు సంబంధించి స్పెషల్ గ్రేడ్ ఖాళీలు భర్తీ చేయుటకు సింగరేణి యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేయటం పట్ల మణుగూరు ఏరియా ఈ పి ఆపరేటర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆపరేటర్స్ నాయకులు నా సర్ పాషా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా స్పెషల్ గ్రేట్ ఖాళీలు భర్తీ చేయడం లేదని సూటబుల్ జాబ్ సమస్యను కూడా పరిష్కరించాలని ఆపరేటర్ల ఆందోళన ఫలించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు,సింగరేణి వ్యాప్తంగా వివిధ ఓసి గనులలో పనిచేస్తున్న స్పెషల్ గ్రేడ్ 42 ఖాళీలు అందులో కొత్తగూడెం రీజియన్ 18 రామగుండం రీజియన్ 24 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు గతంలో 10 క్యూబిక్ మీటర్ రోప్ షావెల్స్ ఉండేవి కనుక వాటిపై శిక్షణ పొందిన సంబంధిత సర్టిఫికెట్ ఉండేదని ప్రస్తుతం కొన్నిచోట్ల తప్ప రోప్ షావెల్స్ లేవని టెన్ క్యూబిక్ మీటర్ ఆపైన హైడ్రాలిక్ షావెల్ సర్టిఫికెట్ నీ కూడా స్పెషల్ గ్రేడ్ పదోన్నతికి అర్హతగా గుర్తించాలని ఆయన కోరారు , అదేవిధంగా ఇతర రెగ్యులర్ కేటగిరీలు డి-సి,సి-బి,బి-ఎ పదోన్నతుల ఖాళీల భర్తీతోపాటు, జనవరి 2023లో ఇవ్వవలసి




ఉన్న సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ కు కూడా చర్యలు ప్రారంభించాలని జనవరి ఫస్ట్ నూతన సంవత్సర కానుకగా అన్ని క్యాటగిరీల కార్మికులకు ఎస్ ఎల్ పి పదోన్నతులు అందించేలా యాజమాన్యం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. దీంతోపాటు దీర్ఘకాలిక సమస్య సూటబుల్ జాబ్ సమస్యను కూడా పరిష్కరించాలని ఇతర సమస్యల పరిష్కారానికి కూడా సింగరేణి యాజమాన్యం సానుకూలంగానే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారానికి స్పందించిన డైరెక్టర్ "పా" ఎస్ చంద్రశేఖర్ కి మణుగూరు ఏరియా జీఎం జి వెంకటేశ్వర్ రెడ్డి కి కొత్తగూడెం జీఎం జక్కం రమేష్ కి ఇతర అధికారులకు నాయకులకు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తమ తోటి ఆపరేటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కామేపల్లి డిప్యూటీ తాసిల్దార్ రహీం కు ఘన సన్మానం

**కామేపల్లి డిసెంబర్ 12 (విజయం న్యూస్ ):**

కామేపల్లి డిప్యూటీ తాసిల్దార్ రహీం పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అంబేద్కర్ యువసేన అధ్యక్షుడు పగిడిపల్లి ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి ప్రశంసించారు. ఏజెన్సీ మండలమైన కామపిల్లి మండల కు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, విధులను సమర్ధవంతంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఆర్ఐ మౌనిక, అలీ అక్బర్, టైపిస్ట్ గాయత్రి, జూనియర్ అసిస్టెంట్ భాను, వీఆర్ఏలు మదన్ బావ్ సింగ్ ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు,



## ఏన్కూరు డిప్యూటీ తహసిల్దార్ గా రవీందర్



ఏన్కూరు, డిసెంబర్ 12(విజయం న్యూస్): ఏన్కూరు మండల డిప్యూటీ తహసిల్దార్ గా సోమవారం రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ డీటీగా పనిచేసిన నరేష్ బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. ఈ స్థానంలో కామేపల్లి లో డీటీగా పనిచేస్తున్న రవీందర్ బదిలీపై ఏన్కూరు వచ్చారు

## రేగా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించన షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జడ్పీటీసీ శ్రీలత

**బూర్గంపహాడ్, డిసెంబర్ 12(విజయం న్యూస్ )**

క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, మండల స్థాయి లో రేగా యూత్ ఆధ్వర్యంలో సారపాక బ్రిలియంట్ స్కూల్లో గత మూడు రోజులుగా ఖాదర్ ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు, ఈ పోటీలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, ప్రథమ బాహుబలి (రూ,10000) %ఆ% షీల్డ్ సుధా టీమ్ మణుగూరు, ద్వితీయ బహుమతి ( రూ 5000) %ఆ% షీల్డ్ శ్రీకాంత్ టీమ్ మణుగూరు వారికీ, బహుమతులను మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత చేతులమీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ , బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని గారు, ఐటీసీ సీనియర్ యూనియన్ నాయకులు గోనే దారుగా, ఐటీసీ బిఆర్ఎస్ కేవీ ప్రధాన కార్యదర్శి సాని కొమ్ము శంకర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బెల్లంకొండ రామారావు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బిట్ర సాయిబాబు, చుక్కపల్లి బాలాజీ, బిజ్జంకి కనకచారి, భూక్యా కృష్ణ, పంగి సురేష్, ఐశ్వర్, ప్రసాద్, భద్రు, నాగ్ రవి, శివరామకృష్ణ, నవీన్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నీరుడు చంద్రయ్య కు ఘననివాళి"




తిరుమలాయపాలెం, డిసెంబర్ 12 (విజయం న్యూస్) తిరుమలాయపాలెం మండలం రఘునాదపాలెం గ్రామంలో నీరుడు చంద్రయ్య వయసు పైబడి మరణించినారు విషయం తెలుసుకున్న యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ స్టిరింగ్ కమిటీ పెద్దలు గులగట్టు యల్లయ్య, జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు, మండల అధ్యక్షుడు గుజ్జ రామకృష్ణ, సుదర్శన్ స్థానికులు పాల్గొన్నారు నీరుడు చంద్రయ్య మాల సామజిక వర్గానికి చేయూత నిచ్చేవరని, అయిన సేవలు మరువలేనివాని యల్లయ్య అన్నారు అనంతరం పూల మాల వేసి నివాళులు అర్పించినారు కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పోటు రత్నమాల చిత్రపటానికి నివాళులు

(ఖమ్మం(వైరా)-విజయంన్యూస్)

వైరా నియోజకవర్గం వైరా మండలంలో వైరా గ్రామంలో పోటు రత్నమాల దశ దిన కర్మ కార్యక్రమం సోమవారం జరగ్గా, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, టిపిసిసి సభ్యులు వైరా మాలోత్ రాందాస్ నాయక్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బాలశౌరి, వైరా టౌన్ ప్రెసిడెంట్ ఎదునూరి, సీతారాములు, వైరా మండలం ప్రెసిడెంట్ శీలం నర్సిరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెండ్ర అంజయ్య, యడ్లపల్లి వీరయ్య చౌదరి,రాసబంటి నాగేశ్వరరావు, వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, మధు,పోటు సత్యం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు..



# చెల్లింపుల్లో కేంద్రం వివక్ష

**-రాష్ట్రాలకు భిక్ష వేస్తున్నారా ?**
**-వసూళ్లు ఎంత ? ఇచ్చిందేంత ?**
**-రూ.22వేల కోట్లకు ఎగనామం**
**- అడిగితే డేటా లేదంటారా ?**
**-తెలంగాణాకు నిధులన్నీ విడుదల చేయాలి**
**- లోక్ సభలో బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ధ్వజం**

**ఖమ్మం, డిసెంబర్ 12(విజయంన్యూస్):**
దేశ వ్యాప్తంగా కేంద్రానికి పన్నులు, పన్నులేతర మార్గాల ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి రూ.30,48,044 లక్షల కోట్ల ఆదాయం లభిస్తోందని, కానీ రాష్ట్రాల వాటా మేరకు తెలంగాణాకు చెల్లింపులు చేయకుండా కేంద్రం తీవ్ర వివక్షత చూపిస్తుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంతో సహా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లభిస్తున్న ఆదాయం, తిరిగి చెల్లింపులకు సంబంధించిన సమగ్ర వివరాలను సభలో వెల్లడించాలని ఎంపీ నామ కేంద్రాన్ని కోరారు. కేంద్రానికి వివిధ రాష్ట్రాల నుంచి పన్నుల రూపంలో రూ.30,50,044 కోట్ల రాబడి సమకూరగా , అందులో రాష్ట్రాలకు ఇచ్చింది కేవలం రూ.8, 82, 903.79 లక్షల కోట్లు మాత్రమేనని,



మిగతా అంతా ఏమైందని నామ ప్రశ్నించారు. అంటే దాదాపు రూ22 లక్షల కోట్లు కేంద్రం తన వద్ద ఉంచుకొని, రాష్ట్రాలకు భిక్ష వేసినట్లు చేతులు ఇదిలిస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రాల కు కేంద్రం ఎగనామం పెడుతుందని మండి పడ్డారు.రాష్ట్రాల వారిగా వసూలైన ఆదాయం డేటా అడిగితే తమ వద్ద లేదని కేంద్రం చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు.రాష్ట్రాలకు తిరిగి చెల్లింపుల్లో విపరీతమైన కోత విధిస్తూ, వివక్ష చూపిస్తున్నారని నామ పేర్కొన్నారు. ఇది మరీ దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 2021 - 22 ఆర్థిక సంవత్సరంలో 18,720.54 కోట్లను పంపిణీ చేయడం జరిగిందని కేంద్ర మంత్రి చెప్పారని, కానీ రాష్ట్రం నుంచి ఎంత వసూలు చేశారో చెప్పమంటే మాత్రం తమ వద్ద అందుకు సంబంధించిన డేటా లేదనడం సమంజసంగా లేదని నామ పేర్కొన్నారు. కేంద్రం వసూలు చేసిన దానికి, ఇచ్చిన దానికి పొంతనే లేదని, కేంద్రం గణాంకాలే వివక్షతను స్పష్టం చేస్తున్నాయని నామ పేర్కొన్నారు. కేంద్రం వివక్షతను వీడి, తెలంగాణా కు రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని నామ కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

# మంత్రిని కలిసిన టియుడబ్ల్యూజే జర్నలిస్టుల బృందం

**- 18న జరిగే ఉమ్మడి జిల్లాల మహాసభలకు ఆహ్వానం**
**- సానుకూలంగా స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం, డిసెంబర్ 12(విజయంన్యూస్):**
టియుడబ్ల్యూ జే(టీజేఎఫ్) జిల్లా మూడవ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రతినిధుల బృందం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను ఆహ్వానించారు. ఈనెల 18న ఖమ్మం సమీపంలోని ఎస్ఆర్ గార్డెన్ లో ఉదయం 10:30గంటలకు జరిగే ఉమ్మడి ఖమ్మం జిల్లాల మహాసభలకు ఆహ్వానించగా.. మంత్రి సానుకూలంగా స్పందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల నుండి పెద్దఎత్తున 10 నియోజకవర్గాల నుండి వేలాదిగా జర్నలిస్టులు తరలివస్తున్నారని, కనీవిని ఎరుగని రీతిలో సభలు నిర్వహిస్తున్నామని మంత్రికి జర్నలిస్టుల ప్రతినిధుల బృందం వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, యూనియన్ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు సకాలంలో తరలిరావాలని జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపునిచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టియుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు వెన్నెబోయిన సాంబశివరావు, చిర్రా రవి, ప్రశాంత్ రెడ్డి, రామకృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, షేక్ జానీ పాషా, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, రాజు, శ్రీధర్ లు ఉన్నారు

# పవన్ కళ్యాణ్ 'వారాహి'కి లైన్ క్లియర్

**వాహన వివాదంపై స్పందించిన తెలంగాణ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**
**పవన్ కల్యాణ్ 'వారాహి' వాహనం పై అభ్యంతరం ఏమి లేదు స్పష్టం చేసిన మంత్రి పువ్వాడ అజయ్**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
జనసేన పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచార వాహనం వారాహి వివాదంపై తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పందించారు. డిసెంబర్ 9వ తేదీన హైదరాబాద్ లోని టోలి చౌకి నందు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న వారాహి వాహనానికి టీఎస్13ఈఎక్స్ 8384 నంబర్ కేటాయించినట్లు మంత్రి తెలిపారు.వారాహి వాహనానికి రవాణా శాఖకు సంబంధించిన అన్ని అనుమతులు ఉన్నాయని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెల్లడించారు. వారం రోజుల క్రితమే వారాహి వాహనం రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుందని తెలిపారు. వాహనం బాడీకి సంబంధించిన సర్టిఫికెట్ ను పరిశీలించామని పేర్కొన్నారు. అలాగే వారాహి వాహనం రంగు ఎమరాల్డ్ గ్రీన్ గా నిర్ధారించామని ఈ మేరకు వాహనం ఆర్ సీ మీద దీని వివరాలు ముద్రించినట్లు మంత్రి పువ్వాడ ప్రకటించారు. వాస్తవానికి వాహనాల రంగులకు కోడ్స్ ఉంటాయి అని భారత ఆర్మీ సంస్థ ఉపయోగించే కలర్ కోడ్ అంటే ఆర్మీ కలర్: 7బీ8165 కాగా.. ఇప్పుడు జనసేన అధినేత ఎన్నికల వాహనం వారాహి కలర్ కోడ్ :445సీ44 అని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలో వారాహి వాహనం రంగుపై ఎటువంటి అభ్యంతరం లేదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. జనసేన వాహనం రంగు 'ఆలివ్ గ్రీన్' కాదని, 'ఎమరాల్డ్ గ్రీన్' అని రవాణా శాఖ మంత్రి పువ్వాడ స్పష్టత ఇచ్చారు ఇది నిబంధనలకు లోబడే ఉందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు.



# ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

**(ఖమ్మం-విజయంన్యూస్)**
విద్యార్థి పోరాటాల సారథి ఎస్ఎఫ్ఐ 17వ అఖిలభారత మహాసభలు డిసెంబర్ 13 నుండి 16 వరకు హైదరాబాదు నగరంలోని ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోతున్నాయని ఈ మహాసభలను విద్యార్థి లోకం విద్యావేత్తలు మేధావులు ప్రముఖులు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ మధు లు అన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగా నిర్వీర్యం చేసే దానికోసం నూతన విద్యా విధానాన్ని తీసుకొొచ్చి విద్యా వ్యవస్థను విచ్చిన్నం చేసేదానికోసం ప్రయత్నం చేస్తుందని. ఈ మహాసభలు అటువంటి కుట్రలు అన్ని తిప్పి కొట్టే విధంగా నిర్ణయాలు తీర్మానాలు చేయబోతున్నారని ఈ దేశ విద్యారంగాన్ని మార్చే దానికోసం హైదరాబాదు నగరంలో జరిగే ఎటువంటి ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభల్లో ఓ దిశ నిర్దేశాన్ని తీసుకొని ముందు కొనసాగిపోతున్నామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గర్ల్స్ నాయకురాలు సువర్ణ ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్ నగర నాయకులు వెంకటకృష్ణ లోకేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 29న ఖమ్మం ఎర్రమయం.. తరలిరండి...




వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు నేపథ్యంలో ఈనెల 29న ఖమ్మం నగరంలో లక్ష మంది ప్రజలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు, జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, అభిమానులు ఖమ్మం రాబోతున్నారు అని, ఈ భారీ బహిరంగ సభ జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. సోమవారం సుందరయ్య భవనంలో జరిగిన పార్టీ టూ టౌన్ జనరల్ బాడీ సమావేశం మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ప్రజా పంపిణీ వ్యవస్థలకు నిధులను పూర్తిగా తగ్గించి పనులను నీరుగారుస్తున్నదని విమర్శించారు. అట్టడుగు వర్గాలపై ఉన్న ఆదివాసీ గిరిజనులపై, దళిత మహిళలపై లైంగిక దాడుల పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, అలాగే అటవీ హక్కుల చట్టం, భూసేకరణ పునరావాస చట్టాలను అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం తొక్కిపెడుతున్నదని విమర్శించారు. 29న మధ్యాహ్నం పెవిలియన్ గ్రౌండ్ నుంచి వేలాది మంది ప్రజలతో రెడ్ కవాత్ జరుగుతుంది అని ఖమ్మం నగరాన్ని ఎర్రమయం చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నా

# లోహిత్ కృష్ణకు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేసిన..ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు డిసెంబర్ 12 (విజయం న్యూస్)
కల్లూరు పట్టణం ప్రతాప్ ల్యాబ్ యజమాని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ ఏకైక తనయుడు లోహిత్ కృష్ణ జన్మదిన వేడుక సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చరవాణి ద్వారా లోహిత్ కృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సు లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసెన పార్టీ నాయకులు కిషోర్,తెరాస సోషల్ మీడియా ప్రతినిధి అంజీ,సండ్ర నమ్మిన బంట్లు పిచ్చిరెడ్డి,నాగిరెడ్డి తదితరులు పాల్గొనీ లోహిత్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియచేసినారు.



# ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం

## పలువురు కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు







(కూసుమంచి-విజయంన్యూస్)
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, మేము కూడా అండగా ఉంటామని, ఏ ఒక్క కార్యకర్త ఇబ్బంది పడుతుంటే చూడలేమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. సోమవారం కూసుమంచి మండలంలోని పలువురు వివిధ కారణాలతో చనిపోగా విషయం తెలుసుకున్న జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కూసుమంచి మండల పార్టీ నాయకులు వారి పార్థివదేహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి, వారి కుటుంబాలకు ప్రగాడ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. కూసుమంచి మండలంలోని గైగొళ్లపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చనిపోవడంతో ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి ప్రగాడ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. అలాగే నర్సింలగూడెం గ్రామానికి చెందిన పరశాలు ఇటీవలే ఆనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామినిచ్చారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ నాయకుడు అర్వపల్లి పాండు చనిపోగా ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబానికి దైర్యం చెప్పి, ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, మండల పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, దాసరి వెంకన్న, కనకం మైసయ్య, యువజన కాంగ్రెస్ పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి బెల్లి శ్రీశైలం, బీసీ సెల్ నాయకుడు బెల్లంకొండ కిరణ్, తోడేటి వీరన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్సూరు, యువజన నాయకుడు లింగేశ్వర్, వెంకన్న తదితరులు హాజరైయ్యారు.

# దళితబంధు యూనిట్లను గ్రౌండింగ్ చేయండి

- ఆలస్యం చేస్తే చర్యలు తప్పవు
- సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



ఖమ్మం, డిసెంబర్ 12(విజయంన్యూస్):
దళితబంధు పథకం ద్వారా మంజూరయిన డెయిరీ యూనిట్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం అధికారులతో డెయిరీ యూనిట్ల గ్రౌండింగ్ పై కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితబంధు పథకం క్రింద 573 డెయిరీ యూనిట్లను మంజూరు చేసినట్లు, ఇందులో 100 యూనిట్ల గ్రౌండింగ్ పూర్తయినట్లు తెలిపారు. పశువుల్లో లుంపి స్కిన్ వ్యాధి కారణంగా పశువుల రవాణాపై నిషేధం విధించడంతో డెయిరీ యూనిట్ల గ్రౌండింగ్ ఆలస్యమయినట్లు ఆయన అన్నారు. ప్రస్తుతం నిషేధం తొలగించడంతో యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు ముమ్మరం చేయాలన్నారు. 126 మంది లబ్దిదారులు పశు వైద్యులతో ఇప్పటికే హర్యానా, గుజరాత్ లలో గేదెల సేకరణకు వెల్లినట్లు, సేకరణ అనంతరం తిరుగు ప్రయాణంలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంకనూ 132 మంది లబ్ధిదారుల అంగీకారం ఉన్నట్లు, వీరిని సేకరణకై, పశు వైద్యుల తో వెంటనే పంపేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. 3 పశు వైద్యులను హర్యానా, ఇద్దరిని గుజరాత్ కు లబ్దిదారులతో పంపినట్లు, మరో ఇద్దరు పశు వైద్యులను పంపుతున్నట్లు ఆయన తెలిపారు. పశువుల ఎంపికలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. సేకరించిన గేదెలు పాల ఉత్పత్తి విషయమై పశు వైద్యులు నివేదిక ఇవ్వాలన్నారు. యూనిట్ల సేకరణ అనంతరం గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి, లబ్దిదారులకు నిర్వహణపై అవగాహన తో పాటు, పాలు పితకటంపై శిక్షణ, సంరక్షణ కై చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు సేకరణకు వెళ్లిన లబ్దిదారులతో సేకరణ సమస్యల గురించి అడిగి తెలుసుకోవాలని, వారితో టచ్ లో ఉండాలని అన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఎస్సి కార్పొరేషన్ ఇడి శ్రీనివాసరావు, జెడ్పి సిఇఓ అప్పారావు, పశుసంవర్ధక శాఖ ఎడి డా. భాను, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నీకు మతి ఉందా..?

**నీకు ఒక్కసారి అవకాశమిచ్చుదేంది..?**
**దేశంలో అవినీతి ఎక్కువైంది**
**బీజేపీ పై ధ్వజమెత్తిన కే.ఏ పాల్**




**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
బండి సంజయ్ నీకు మతి ఉండే మాట్లాడుతున్నావా..? ఎందుకు ఇవ్వాలి నీకు ఒక్క అవకాశం.. నీ దేవుడు ఉన్నాడు కదా..? ఆయనకు రెండు సార్లు అవకాశం ఇస్తే ఏం చేసిండూ దేశాన్ని.. అవినీతి మయం చేసి దండుకోవడం లేదా..? అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కే.ఏ.పాల్ ద్వజమెత్తారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం అవినీతి మయమైందని,ప్రధాని నరేంద్రమోడీ హాయంలో 9ఏళ్ల పాటు దేశం అవినీతి మయంలో కూరుకపోయిందన్నారు. దేశాన్ని ఇద్దరు కాంట్రాక్టర్లకు, వ్యాపారస్తుల చేతిలో పెట్టారని, వాళ్లు ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీకి ఇక దేశాన్ని పాలించే హక్కు లేదన్నారు. ప్రశ్నించేవారిపై ఈడీ, ఐటీ నోటీసులు అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలేవ్వరు, నిజాయతీ పరులేవ్వరు ఈడీ, ఐటీ దాడులకు బయపడరని అన్నారు.

**తమ్ముడా..? మీ దేవుడేం చేశాడో తెలుసా..?**

నాకు ఒక్క సారి ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వండి..నేనే రాష్ట్రంలో ఉన్న అవినీతినంతా ప్రారదోలుతా.. ఒక్క సారి ప్లీజ్ ఒక్కసారి అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజలను వేడుకుంటున్నారని కే.ఏ.పాల్ విమ్మర్శించారు.బండి సంజయ్ తమ్ముడా..? నీకు ఎందుకు ఒక్క సారి అవకాశం ఇవ్వాలో చెప్పగలవా..? అని ప్రశ్నించారు. రెండేళ్ల పాటు మీ దేవుడు చెప్పుకుంటున్న మీకు 9ఏళ్ల పాటు రెండు సార్లు అవకాశం ఇస్తే ఏం చేశాడో తెలుసా..? నా వద్దకు రా చెబుతాను అని అన్నారు. 9ఏళ్లలో 18వేల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చారా..? ప్రభుత్వ భూములన్నింటిని, ప్రభుత్వ ఆస్తులను అమ్మకుంట ఉన్నారా..? అని ప్రశ్నించారు. దేశాన్ని కేంద్రం నాశనం చేస్తుంటే బీ పార్టీలన్ని పార్లమెంట్ లో, అసెంబ్లీలో మాట్లాడకుండా ఇప్పుడు మోడీ అది చేశాడు.. ఇది చేశాడు అంటూ గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు. బీజేపీకి బీ-పార్టీలు టీఆర్ఎస్, టీడీపీ, వైసీపీ, వైఎస్ఆర్ టీపీ, జనసేన పార్టీలన్ని బీజేపీకి అమ్ముడు పోయి ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఏపీ, తెలంగాణ కలవాలని ఓ నాయకుడు ప్రచారం చేస్తుండటం ఎంత పొరపాటండీ అంటూ హెద్దేవా చేశారు. విడిపోయి 8.5ఏళ్ల సమయం దాటిపోయినప్పటికి అప్పటి వరకు నోరు మూసుకుని ఉన్న వైసీపీ పార్టీ నాయకులు ఇప్పుడు తెలంగాణ, ఆంధ్ర కలవాలని అనుకోవడం సిగ్గుగా అనిపించడం లేదా..? అని అన్నారు. టీడీపీ అదినేత చంద్రబాబు ఎందుకు ఖమ్మం జిల్లా వస్తున్నాడని, ఆయన ఖమ్మం జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశారని ఆయన వస్తున్నాడో చెప్పాలని ఆరోపించారు. నిజాయతీ కల్గిన తెలంగాణ బిడ్డలు చంద్రబాబు పర్యటనను బైకాట్ చేయాలని డిమాండ్ చేశారు.

# సుబ్లేడు మండల కేంద్రంగా ప్రకటించుటకు "కందాల ఉపేందర్ రెడ్డి" కృషి

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 12 విజయం న్యూస్)**
తిరుమలాయపాలెం మండలాన్ని రెండుగా విభజించి సుబ్లేడు ను మండల కేంద్రం గా ప్రకటించాలని మండల సాధన సమితి సభ్యులు పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు సుబ్లేడు ను మండల కేంద్రంగా ప్రకటించడం చేసేందుకు కృషి చేయాలని మండల సాధన సమితి ఎమ్మెల్యే ను కోరగా త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ సుబ్లేడు ను మండల కేంద్రంగా ప్రకటించబోతున్నారు ఈ విషయంలో నా పూర్తి సహాయ సాయసాకారాలు అందిస్తాను ఈ విషయం పట్ల ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని సుబ్లేడు ను మండల కేంద్రంగా ప్రకటింప చేస్తానని మీకు హామీ ఇస్తున్నానని అన్నారు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ కి లెటర్ రాశాను కాబట్టి తప్పకుండా మండల కేంద్రం సాధిస్తాము అని ఎమ్మెల్యే సీఎంకు రాసిన లేక ప్రతిని సుబ్లేడు మండల సాధన సమితి కమిటీకి ఇచ్చారు అందుకు గ్రామ అఖిలపక్ష మండల సాధన సమితి కమిటీ సభ్యులు అందరూ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు కృతజ్ఞతలు తెలిపిన వారిలో మండల సాధన సమితి సభ్యులు
పోలే పొంగు సంజీవయ్య కన్వీనర్, వశపంగు వీరన్న ప్రధాన కార్యదర్శి, భూక్య వీరన్న ఉపాధ్యక్షులు, గంధసిరి సత్యం ఉపాధ్యక్షులు,కామల్ల వీరయ్య కోశాధికారి, పోలే పొంగు బాలరాజు, కంచం వీరన్న, మెట్టు వెంకటేశ్వర్లు మెట్టు ఆంజనేయులుమెట్ట వెంకటేశ్వర్లు ట్రైలర్,గంధసిరి నారాయణ, పోలుపొంగు కన్నయ్య,దామల్ల సుధాకర్, తాళ్ల పెద మల్లయ్య,పోలే పొంగు వెంకన్న, గుంజ ఎలమంద, కూరపాటి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

